విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15, జనవరి 2024

ఈదారిలో ప్రయాణం సాగించేదెలా-అధ్వానంగా మారిన రహదారి

▸▸ తరచూ ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని రామాపురం, చెర్లోపల్లి, అవుకు, గుండ్లసింగవరం రహదారిలో ప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు పోతున్నారు. ముఖ్యంగా రామాపురం, చెర్లోపల్లి గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా శిథిలమై ప్రయాణికు లకు నరకయాతన చూపిస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. అనంతపురం నుండి వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తూ ఈజాతీయ రహదారికి 544 డి అని నామకరణం చేశారు. అయితే జాతీయ రహదారిగా ప్రకటించడంతో అనంతపురం నుండి గిద్దలూరు వరకు ప్రజలు ఎంతో ఆనంద వ్యక్తం చేశారు. అయితే ఆ ఆనందం కాస్త ఆవి రైంది. ఈ జాతీయ రహదారిలో రోడ్డు శిథిలం కావడంతో తరచు ప్రమాదాలకు నిలయంగా మారడంతో ప్రజల అది, కారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామాపురం, చర్లోపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారి పూర్తిగా సిద్ధమైన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు అసౌ కర్యంగా మారుతున్నాయి. చినుకు పడితే చాలు గుంతల్లో నీరు చేరి కుంటలను తలపిస్తున్నాయి. వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాల బారినపడి తీవ్ర గాయాల పాలవుతున్నారని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ రహదారిలో బనగాన పల్లె వద్ద మహా సిమెంట్స్, కొలిమిగుండ్ల వద్ద రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలు ఉండడంతో భారీ వాహనాలు తిరగడంతో ట్రాఫిక్కు పెరిగిపోవడంతో పాటు వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ దారిలోనే ప్రపంచ పర్యాటక బెలూమ్ గుహలు ఉండడం, పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుండడంతో ఇక్కడకు వచ్చే పర్యాటకల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది. జాతీయ రహదారి శిథిలమైపోవడంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు తరచూ ప్రమాదాలకు గురవుతూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు కూడా కిందపడి గాయాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ రహదారిలో ఎంతోమంది నాయకులు, ఉన్నతాధికారులు ప్రయాణాలు సాగిస్తున్నారు తప్ప రహదారి పట్ల ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు అసహన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు నిద్రమత్తు వదిలి రహదారికి మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి అని రామాపురం,చెర్లపల్లి గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
మారం పుల్లారెడ్డి, రామాపురం.

రామాపురం, చెర్లోపల్లి గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా శిథిలమై ప్రయాణికులుతరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని, ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.

జీవో కాపీలు భోగిమంటలో దగ్ధం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-డోన్: టైటిలింగ్ యాక్ట్ పెనుభూతం కోరల నుంచి ప్రజలారా మీఆస్తులు, మిమ్మల్ని మీరు కాపాడు కోండని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగానాయుడు అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని సీపీఐ సర్కిల్లో జీవో 512 ను రద్దు చేయాలని కోరుతూ జీవో కు సంబంధించిన పేపర్లను భోగిమంటల్లో దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం పోయిన నెలలో అమల్లోకి తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు,ప్రజల పాలిట యమ పాశంగా మారిందన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. న్యాయవాదులు ధర్నా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయని ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, బొంతిరాళ్ల సర్పంచ్ జే.రవి మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణ, అధ్యక్ష,కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, పట్టణ కార్యదర్శి బి. నారాయణ, నాయకులు చిన్న రంగన్న, రణత్, మనోజ్, సెమీ బేగం, బాలమద్దయ్య, నజీర్ తో పాటు అనేకమంది పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణం-భారీగా తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఆదివారంరాత్రి సంక్రాంతి భోగి పండుగ పురస్కరించుకొని గోదాదేవి, ప్రహ్లాద వరద స్వాములకు కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులైన ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారితో పాటు గోదాదేవి అమ్మవారికి కూడా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, పూలమాలతో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ప్రహ్లాదవరదస్వామి, గోదాదేవి అమ్మవారి కళ్యాణోత్సవం చూడ ముచ్చట నిర్వహించారు. ముందుగా నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకొని వచ్చి ఆశీనులను చేసి వందలాదిమంది భక్తులు వీక్షిస్తుండగా మాంగల్య ధారణ కార్యక్రమం జరిగింది. అహోబిలం మఠం 46వ పీఠాధిపతి సమక్షంలో ఈ కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జీపీఏ సంపత్, ఓఎస్‌డి శివప్రసాదరావు, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ తదితరులు పాల్గొన్నారు.

మౌళిక వసతులు కల్పించాలి...!

విశాలాంధ్ర-డోన్ :శ్రీరామ్ నగర్ లో మౌళిక వసతులు కల్పించాలని ఏపి గిరిజనసమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి బి.నారాయణ, జిల్లా సమితి సభ్యులు వెంకటేష్‌లు అన్నారు.

ఆదివారం సీపీఐ శ్రీరామ నగర్ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి బాల మద్దయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనగర్‌లో సీసీరోడ్లు, వీధిలైట్లు, కాలువలు లేక శ్రీరామనగర్ ప్రజలు చాలా ఇబ్బంది పడతున్నారన్నారు. ఇంటిపన్ను, కొళాయి పన్ను చెల్లిస్తున్న శ్రీరామనగా ప్రజలకు నెలకొన్న త్రాగునీటి సమస్య సిసి రోడ్లు, కాలువలు, వీధిలైట్లులేవన్నారు. పోచా ప్రభాకర్ రెడ్డి కాంప్లెక్స్ ముందున్న మెయిన్‌రోడ్ కాలువ వేశారని, అయితే దాదాపుగా నెలలుగా కావస్తున్న కాలువ మీద దాటలేక ప్రజలు, స్కూల్ పిల్లలు అనారోగ్యానికి గురైన వాళ్ళు ఆసుపత్రికి పోవాలంటే ఆటో ఇంటి దగ్గరికి రావడం లేదన్నారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, తొందరగా వాటిని పరిష్కరించాల్సిందిగా సీపీఐగా కోరుతున్నామన్నారు. శ్రీరామ నగర్,వైయస్ నగర్ వార్డుల సమస్యలపై ఈ నెల 18న 14వ వార్డు సచివాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామ్మోహన్, మహిళాసమైక్య నాయకురాలు లక్ష్మీదేవి, సమీమ్ బేగం, ఖాదరు, మా భాష, ఇస్రాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం- వాతావరణ మార్పులపై సైకిల్‌యాత్ర

బెలుం గుహలకు చేరుకున్న బంగ్లాదేశ యువకుడు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : వాతావరణ మార్పులు, రక్తదానం, డ్రగ్స్‌కు దూరంగా ఉండడం తదితర వాటిపై మానవాళి అవగాహన కొరకు బంగ్లాదేశ్ యువకుడు సైకిల్ యాత్ర చేపట్టాడు. బంగ్లాదేశ్‌కు చెందిన బీర్‌కుమార్ తన్ చెంగ్య బంగ్లాదేశ్‌లోని రంగమటి జిల్లా నుండి చేపట్టిన అఖిలభారత సైకిల్‌యాత్ర ఆదివారం బెలుంగుహలకు చేరుకుంది. డ్రగ్స్‌వాడకంతో కలిగే అనార్థాలు,రక్తదానంతో కలిగే ప్రయోజనాలు, వాతావరణ మార్పులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. 2023 డిసెంబర్ 19వ తేదీ నుండి అవగాహన కలిగించేందుకు సైకిల్ పై యాత్ర చేస్తున్నానని, జార్ఖండ్, ఒడిశా, చత్తీస్గఢ్, తెలంగాణ యాత్ర పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్లో కొనసాగిస్తున్నానని ఆతర్వాత తమిళనాడు, కర్ణాటక, కేరళ, గోవా, మహారాష్ట్ర, గుజరాత్, మీదుగా ఢిల్లీ చేరుకుంటానని తెలిపారు. సైకిల్‌పై వందలాది కిలోమీటర్ల యాత్రను కొనసాగిస్తున్నానని ప్రజల కూడా సహకారం అందిస్తున్నారన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఎదగాలని జిల్లా జేసిఎస్ కో-ఆర్డినేటర్ షేక్ బాబూలాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు కోరారు. ఆదివారం చాగలమర్రిలోని కడప- కర్నూలు పాత హైవేపై ఖాదర్‌భాష ఏర్పాటు చేసిన ఎంకెబి ఇంటీరియర్ స్పాట్ దుకాణాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏండ్ల తరబడి ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. ఇలాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుంటే బ్యాంకులు కూడా రుణాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు షబ్బీర్, ఇబ్రహీం, బ్రాందీన్, గేట్లమాబు, బబ్లూ, జల్సాగౌస్, అబ్దుల్, ఖాదర్‌మోద్దీన్‌లు పాల్గొన్నారు.

నరకాసుర పాలన అంతం కావాలి-టీడీపీ

విశాలాంధ్ర-బేతంచెర్ల: నియంత,నరకాసురుని పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లా నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షవలి చౌదరి, పోలూరు రాఘవరెడ్డిలు అన్నారు.

ఆదివారం భోగి పండుగ సందర్భంగా స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశం- జనసేన పార్టీల ఆధ్వర్యంలో "భోగి సంకల్పం" భోగి మంటల్లో ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు జీవోలను తగలబెట్టి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ సంఘం మండల చంద్రశేఖర్, సుధాకర్, తిరుమలేష్ చౌదరి, జాకిరుల్ల బేగ్ మాజీ ఎంపీటీసీ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, నారాయణస్వామి,కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్మూర్తి, నంద్యాల మధు, వంశీకృష్ణ, టైలర్ రాముడు, వేణుగోపాల్ రెడ్డి, అంజాద్ భాష, కానాల అంజి, కిరణ్, పవన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భోగిమంటల్లో ఎస్మ చట్టం కాపీలు దగ్ధం

విశాలాంధ్ర-పాణ్యం: మండల కేంద్రమైన పాణ్యంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగ న్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారానికి 34 వ రోజు భోగి మంటలు కాదు అంగన్వాడి ఆకలి మంట లు అనే కార్యక్రమం ఆదివారం కొనసాగించారు. ఎంపీ డీవో కార్యాలయం దగ్గర భోగి మంటలలో జీవో నెం బర్ 2 ఎస్మచట్టం కాపీలను కాలుస్తూ ప్రభుత్వ వ్యతి రేక విధానాలతో నినాదాలు చేసి నిరసనలు తెలిపా రు. తమ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ ఇచ్చినహామీని అమలుచేయాలని ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడీలు 34 రోజులుగా సమ్మె చేస్తున్న సమస్యలపై పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం తీసుకొచ్చిన నోటీసులు ఇచ్చిన భయపడే ప్రసక్తే లేదన్నారు. నిరంకుశంగా దుర్మార్గంగా వ్యవహరిస్తూ అంగన్వాడీల సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గ చర్య అన్నారు. అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీలకు గ్రాడ్యుటీ తోపాటు వేతనం పెంచాలని అంగన్వాడి వర్కర్ చనిపోయిన వారి ఇంటిలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, పేస్ వ్యాపు రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్ మండల నాయకురాలు వెంకటమ్మ, ధనలక్ష్మి, మరియమ్మ, సుబ్బలక్ష్మి,ఆదిలక్ష్మి, మాబున్నిసా, హైమావతి, సూర్యప్రభావతి, ప్రభావతి, వెంకటమ్మ, భారతి,విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్, అంగ న్వాడీలు ఆయాలు పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రభుత్వ కాపీ లు భోగిమంటల్లో వేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి తమ న్యాయపరమైన హక్కులను తీర్చింత వరకు ప్రతిరోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రోజా రమణి, రమణమ్మ, సుజాత, చంద్రకళ, శోభ సుబ్బయ్య అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఆదివారం తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల నిరవధిక సమ్మె 34వ రోజుకుచేరింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాలు భోగి మంటలు వేసి నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సంద ర్భంగా అంగ న్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ మాసమస్యలు పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను ఆపేది లేదని, ప్రభుత్వం ఎన్ని ఆంక్ష లు విధించిన మాఉద్యమాన్ని ఆపేది లేదని మా డిమాండ్ పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమం కొనసాగిస్తా మని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

చాగలమర్రి :స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ సర్కిల్లో ఏఐటీయూసీ నాయకురాలు చంద్రకళ, వహీదా, హసీనా, ఇందుమతి, సిఐటియు యూనియన్ నాయకులు పద్మావతి,నాగమణి, సంజమ్మల ఆధ్వర్యంలో అంగన్వాడీల 34 వ రోజు సమ్మెలో భాగంగా సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా స్థానిక అడ్డ వాగు వద్ద అంగన్వాడీలపై ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా జీవో-2ను భోగి మంటలో వేసి దగ్ధంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మహిళలను క్రిస్మస్ పండుగను, జనవరి నూతన సంవత్సరాన్ని, సంక్రాంతి పండగలను దూరం చేసిన జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యమానికి ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలియజేయడం జరుగుతుందని, భవిష్యత్తులో ప్రత్యక్ష పోరాటాలకి వస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాబు చాన్ రెహనా,గురమ్మ,నసీమన్, జ్యోతి, హసానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన 40వ వార్డు ప్రజలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 40వ వార్డుకు చెందిన యువ నాయకులు అల్తాఫ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు, మహిళలు వైసీపీలో చేరారు. అల్తాఫ్ కుటుంబ సభ్యులు, మిత్రబృందానికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే శిల్పారవి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని 40 వార్డుకు చెందిన అల్తాఫ్ కుటుంబ సభ్యులు, మిత్ర బృందం స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. నేటి నుంచి వైఎస్ఆర్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు ఒకే కుటుంబంగా ఉన్నామని, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని కోరారు. నంద్యాల పట్టణంలోని ఓల్డ్ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. మాటలు చెప్పే ప్రభుత్వం వైఎస్సార్ పార్టీ కాదని చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమం కొరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, టిడిపి నుండి వైసీపీలో చేరిన ఖాదర్, షేహన్ షా, ఫారుక్, ఫయాజ్, శ్రీకాంత్ నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దు చేయాలంటూ భోగి మంటల్లో జీవో కాపీలు దగ్ధం

విశాలాంధ్ర-నంద్యాల :రాష్ట్ర ప్రభుత్వ తెచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలనీ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలో భూ హక్కు చట్టం జీవో నెంబర్ 512 కాపీలను సలీంనగర్ సీపీఐ శాఖ ఆధ్వర్యంలో భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, శాఖ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన నీతి ఆయోగ్ ఆదేశాలకు అనుగుణంగా భూ హక్కు చట్టం అమలు పరిచేందుకు జీవో నెంబర్ 512 తీసుకుని రావడం, ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రజలు, న్యాయ నిపుణులు,మేధావులు రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నా హైకోర్టు స్టే విధించినా ప్రభుత్వ యంత్రాంగము ఏ మాత్రం లెక్కచేయకుండా ఆందోళనలకు స్పందించకుండా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కలాం, మజీద్, రాము, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడులో:
రాష్ట్రంలో భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 512 కాపీలను గోస్పాడు సిపిఐ మండల కార్యదర్శి హరి, సహాయ కార్యదర్శి జీలాని, గిరిజన నాయకుడు నరసింహా శేఖర్ భాష మౌలా అబ్దుల్లా హుసేని భోగిమంటల్లో వేసి కాల్చారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నీతి ఆయోగ్ ఆదేశాలను కూడా పట్టించుకవడం లేదని, ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

సంక్రాంతి పండుగకు అక్కాచెల్లెమ్మలు సంతోషంగా ఉండాలి

విశాలాంధ్ర -నంద్యాల: సంక్రాంతి పండుగకు అక్కా, చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా బీజేపీ కార్యాలయ ఆవరణలో మూడు వేల మంది మహిళలకు ఆయన చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మైనారిటీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మధు సేవలు అభినందనీయమని, మధును ప్రజలు ఆదరించాలని, ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు స్వాతి, శిల్పా, జ్యోతి, కసెట్టి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆశీస్సులు కలగాలని అభిరుచి మధు కోరారు. నూనెపల్లె శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అభిరుచి మధు పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం అధ్వర్యంలో ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జక్కా రాజేశ్వరి, శ్రీవాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కాల్వ పద్మ, బీజేపీ పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్ర శేఖర్ అధ్వర్యంలో మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఉన్నతంగా ఎదగాలంటే మహిళల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో స్వాతి, గంగాధర్, కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డితో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రావణ వాహనంపై శివపార్వతులు

విశాలాంధ్ర-శ్రీశైలం: శక్తిపీఠంగా శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం శివపార్వతులు రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సాయంకాలం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం అక్క మహాదేవి అలంకరణ మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు, మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు గ్రామోత్సవంలో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన జానపద కళలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ విశేష కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి కార్యనిర్వహణ అధికారి డి పెద్దిరాజు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సుబ్బరాయునికి వెండి నాగపడిగే వితరణ

విశాలాంధ్ర-పాణ్యం:మండల పరిధిలోని ఎస్.కొత్తూరులో వెలిసిన స్వయంభువు శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు 1.149 కిలోల వెండి నాగపడిగే, అన్నదానసత్రానికి రూ.1.50 లక్షల విరాళం అందించినట్లు ఆలయ ఈవో రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఈసందర్భంగా ఈవో రామకృష్ణ మాట్లాడుతూ దాతలు కర్నూలుపట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన బ్రహ్మేశ్వరయ్య ఆచారి కుమారుడు డా.వినోద్‌ఆచారి 1.149 కిలోల వెండి నాగపడిగే, హైదరాబాద్‌కు చెందిన సుబ్బయ్య కుమారుడు రామనరసింహ అనే భక్తుడు అన్నదాన సత్రానికి రూ.1.50 లక్షల విరాళంగా అందించడం జరిగిందని వెల్లడించారు. దాతలకు ఆలయం మర్యాదలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి,దాత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దేశం చూపు ఏపీ వైపు

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాగా చేస్తున్న పరిపాలన చూసియావత్ భారత దేశం రాష్ట్రం వైపు చూస్తూ ఉందని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండుపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందుకే ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రతి గడప వద్దకు వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, తదితర సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయని వీటిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ఉన్నాయన్నారు.కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు చంద్ర మోహన్‌రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ పల్లె గురు ప్రసాద్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ లాలమ్మ గారి హుస్సేనయ్య, నాయకులు సింగం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి, అంబటి తులసి రెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యాలపాడులో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర -చాగలమర్రి: మండల పరిధిలోని ముత్యాలపాడు పరిధిలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో రూ.40 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని సాగునీటి సంఘం అధ్యక్షులు శేషురమేష్, సర్పంచ్ శంకరమ్మబాయిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ముత్యాలపాడులో రూ.15 లక్షల గడప గడప నిధులతో చేపట్టిన మురుగునీటి వ్యవస్థ నిర్మాణ దాదాపు పూర్తి అయ్యాయన్నారు. మరో రూ.10 లక్షలు గడపగడప నిధులు, ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు మొత్తం రూ.20 లక్షలతో గ్రామంలో సిమెంట్‌రోడ్లు, కల్వర్టులు నిర్మిస్తున్నామన్నారు. చక్రవర్తులపల్లెలో గడప గడప కింద రూ.5 లక్షలు, ఎం.తండాలో గడపగడప కింద మంజూరైన రూ.5లక్షలతో సిమెంట్‌రోడ్డులు నిర్మిస్తున్నామని వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : చదువులమ్మ తల్లి నీడలో ఒకే చోట విద్యను అర్జించిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల యందు 2008-09లో పదిచదివిన 60 మంది విద్యార్థినీలు మండలంలోని బెలుంగుహల సమావేశ మందిరంలో అట్టహాసంగా ఆనంద ఉత్సవాలతో సమ్మేళనం నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడంతో సంతోషాలు వెల్లు విరిశాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు అడుగుతూ తాము చేపట్టిన వృత్తులు, స్థిరపడిన రంగాలపైఆనందంగా మాట్లాడుకున్నారు. నాటి ఆనంద జ్ఞాపకాలు స్మరించుకున్నారు. చీకటి పారదోలి వెలుగులు నింపి సన్మార్గంలో నడిపిన గురువులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో జి శివరామిరెడ్డి,సురేష్, మల్లికార్జున్ రెడ్డి, హరి,పవన్, సుమిత్ర తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ ను పండుగలా జరుపుకోవాలి



విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ఈడెన్ గార్డెన్, సిద్దాపురం మైదానంలో జరుగుతున్న కార్తిక్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా వైసీపీ నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి హాజరైయారు. పట్టణ, మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులకు టాస్ వేసి, విషెస్ తెలియజేశారు. ఉద్దేశించి మాట్లాడుతూ ఈసంక్రాంతి పండుగ సంద ర్భంగా క్రికెట్‌ను కూడా పండుగలా జరుపుకోవాలని, క్రీడాకారులను ఉత్తేజపరిచి, క్రికెట్ పోటీలను తిలకించారు. ఈమ్యాచ్ ప్రత్యేక బహు మతులు సిక్సర్‌కు రూ.500లు అశ్వథాంరెడ్డి, వికెట్‌కు రూ.1000 పువ్వాడభాస్కర్, ఎక్కువ వికెట్లు రూ.1000, విజయ్‌చౌదరి క్రీడాకారులకు ఉత్సాహం కొరకు వైసీపీ నాయకులు నియోజవర్గ నాయకులు శిల్పకార్తీక్‌రెడ్డి చేతుల మీదుగా క్యాస్ రివార్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15, జనవరి 2024

వజ్రోత్సవాల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ వజ్రోత్సవ సంబరాలు విజయవంతం అయిన స్ఫూర్తితో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న చెప్పారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయూ భవన్ కర్నూలులో విజయో త్సవసభ జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి అధ్యక్షతన జరిగినది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 12,13 తేదీలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 వసంతాల వజ్రోత్సవ మహాసభలను పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినటువంటి ఉపాధ్యాయు లకు అందరికీ పేరు పేరునా ఉద్యమ అభినందనలు తెలియజేశారు. ప్రధానంగా భారీ ఎత్తున ఊరేగింపు బహిరంగ సభ నిర్వహించ డానికి సహకరించిన కర్నూలు నగర ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, పోలీసు సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, ఇందుకు సహకరించిన కర్నూలు జిల్లా నాయకులందరికీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో, రెట్టింపు ఉత్సాహంతో రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని, ఉపాధ్యాయుల ఉద్యోగుల హక్కులు, బాధ్యతలు, పాఠశాల విద్యా పరిరక్షణకై పెద్దఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని, అవసరమైతే సోదర సంఘాలతో కలిసి ఉమ్మడి ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి.రమణకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వారిచ్చిన సందేశం నేటి సమాజంలో ఉన్న బలహీనమైన మానవ సంబంధాలు, కార్పొరేట్ విద్యలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు, విద్యారంగంలో రావలసిన మార్పుల గురించి, నిర్వర్తించ వలసిన బాధ్యతల గురించి ఇచ్చిన సందేశం సమాజానికి దిక్సూచి లాంటిదని వివరించారు. రాష్ట్రఉపాధ్యాయ సంఘం చరిత్రలో 75 వసంతాల వజ్రోత్సవాలు కర్నూలు నగరంలో విజయవంతం అయిన తీరు చరిత్రలో ఎప్పటికీ నిలిచి పోతుందని వివరించారు.ఈసమావేశాలు విజయవంతం చేయ డానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్దన్ అహర్నిశలు శ్రమించారని ప్రత్యేకంగా జిల్లా నాయకత్వాన్ని అభినందిస్తు న్నామని తెలిపారు. సమావేశంలో ఎస్టియు నాయకులు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, సి. నాగరాజు, వీర చంద్ర యాదవ్, పాలయ్య, వివిధ కమిటీల కన్వీనర్లు పాల్గొన్నారు.

భోగిమంటల్లో భూ యాజమాన్య హక్కు చట్టం ప్రతులు

పత్తికొండలో..

ఆస్పరిలో..

దేవనకొండలో..

నందవరంలో..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమా న్య హక్కుచట్టం -2023 తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన తెలిపారు. భోగి మంటల్లో భూ యాజమాన్య హక్కు చట్టం 2023 ప్రతులను కాల్చి నిరసన తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఏపీరైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం,సిపిఐ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప,నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టం వల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని తెలిపారు. భూములకు సంబంధించిన తీర్పులు ఎమ్మార్వో,డివిజన్,కలెక్టర్ కార్యాలయం స్థాయిలో తీర్పులు వెలువరించాలని జీవో చెబుతున్నదని చెప్పారు. ఇప్పటికే రెవెన్యూ,ఫారెస్ట్, మైన్స్ తదితర రంగాలు అన్నీ కూడా అవినీతిలో కూరుకుపోయా యని, ఇలాంటి అవినీతి చేస్తున్నటువంటి అధికారులకుభూ పరిష్కారాలు విషయం అప్పగిస్తే రైతులకు న్యాయం జరగదని తెలిపారు.కోర్టుల్లో చెప్పే తీర్పు కన్నా రెవిన్యూ అధికారులు చెప్పే తీర్పులు న్యాయబద్ధంగా ఉంటాయని ఎవరు భావించటం లేదని తెలిపారు. రైతుల పొలాలు, చిన్న, సన్నకారు రైతుల పొలాలు పెత్తందారుల చేతుల్లోకి లేదా అధికార పార్టీ వారి కను సన్నలలో ఉండే వారి చేతుల్లోకి పోతాయన్నారు. భూయాజమాన్య హక్కు చట్టం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని, 512 జీవోను తక్షణమే రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, రైతుల పొట్ట కొట్టి వారి భూములు పెద్దవాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నారని వారు ఆరోపించారు.ఈ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని,ఈ చట్టం రద్దయ్యే వరకు కూడా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు బాబయ్య,చంటి,ఏపీ రైతుసంఘం జిల్లా సమితి సభ్యులు,సురేంద్ర యాదవ్,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రహిమాన్, పురుషోత్తం, నాగేంద్ర, రామాంజ నేయులు, బతుకన్న,వీరయ్యలు పాల్గొన్నారు.

నిత్యారాధనలో గడిపితే ప్రతిఒక్కరూ ధన్యులే

పుర ప్రముఖుల చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్తు: కర్నూలు నగరంలోని తుంగ భద్ర తీర ప్రాంతంలో వెలసిన శ్రీనిలయంలో భగవాన్ బాల సాయిబాబా జయంతి వేడు కలు ఆదివారం ట్రస్ట్ మేనేజర్ టి.రామారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, నగర మేయర్ బివై రామయ్య, మాజీఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల సాయి బాబా సేవా కార్యక్రమాల ద్వారా నిత్యం దేవుడి ఆరాధనలో గడిపిన ధన్యజీవులని కొనియాడారు. అనం తరం ట్రస్టు ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, గ్రైండర్లు, వికలాంగులకు ట్రై సైకిల్లు, బొగ్గు ఇస్త్రీ పెట్టెలు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని పంపిణీ చేశారు. సాయిబాబా వారి 2024 క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మదన గోపాల్, నంది సాయి రెడ్డి, గోరెంట్ల రమణ, భక్తులు పాల్గొన్నారు.

టీజీ చేతుల మీదుగా దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందిస్తున్న దృశ్యం

అంగన్వాడీలను పండుగ పూటపస్తులకు గురి చేయడం తగదు

విశాలాంధ్ర- కర్నూలు : అంగన్వాడీల సమ్మె కర్నూలు నగరంలో 34 వ రోజుకు చేరుకుంది శ్రీకృష్ణదేవరాయలు ధర్నా చౌక్ నందు అంగన్వాడీలు సంక్రాంతి పండగ కూడా చేసుకోకుండా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈరోజు జరిగిన దీక్షా శిబిరంలో అంగన్వాడీలు కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు కోలాటాలు ఆడుతూ తమ నిరసనను తెలియజేశారు కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతి పండుగ ను జరుపుకోకుండా వీధులలో నిలబెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్,సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబాలు మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు కొత్త ఏడాదిలో వచ్చే మొదటి పండుగ సంక్రాంతి కనీసం ఈ పండగ కైనా తమ న్యాయమైన కోరికలను పరిష్కారం చేస్తారని నమ్మిన అంగన్వాడీలకు నిరాశే మిగిలిందని వారు తెలిపారు. క్రిస్టమస్ పండుగ జనవరి కొత్త సంవత్సరం పండగను కూడా జరుపు కోలేదని వారు తెలిపారు ప్రభుత్వం పునరాలోచించి ఇప్పటికైనా అంగన్వాడీలు ఇబ్బంది పెట్టే చర్యలను మాను కోవాలనివారు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీలు అణచి వేయ డానికి అత్యవసర సేవల సర్వీసుల చట్టం క్రింద అంగన్వాడీలను తీసుకురావడం జీవో-2 విడుదల చేశారని అంగన్వాడీలు నోటీసులు తీసుకోవాలని బలవంతం చేస్తు సెంటర్లకు నోటీసులు అంటించడం పట్ల దీనికి వ్యతిరేకంగా ఆదివారం భోగి పండుగ సందర్భంగా వేకువజామున 5 గంటలకే శిబిరం ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి భోగిమంట ఏర్పాటు చేసి ఆమంటలలో ఎస్మా చట్టం జీవో నెంబర్ 2 ప్రతులను మంటల్లో వేసి దగ్ధం చేశారు. ప్రభుత్వము అంగన్వాడీలను బెదిరింపులు మానుకొని తమ న్యాయమైన కోర్కెలు కనీస వేతనం 26,000 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజుటీ 5 లక్షలు ఇవ్వాలని తెలిపారు. రెండు మూడు రోజుల లోపల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టి ఎంతటి త్యాగాలకైనా అంగన్వాడీలు సిద్ధం అవుతారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప ఎస్ మహమ్మద్ రఫీ మరియు విజయ భారతి మహేశ్వరి విజయ లక్ష్మి అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

పెద్దన్న మృతికి సంతాపం

విశాలాంధ్ర -కర్నూలు : సీపీఐ(ఎంఎల్) అనంతపురం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దన్న మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. అనంతపురం జిల్లాలో సిపిఐ (ఎంఎల్) నాయకునిగా, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అనుచరునిగా ఆపార్టీలో సుదీర్ఘ కాలం జిల్లా నాయకునిగా పనిచేశారు. వామపక్ష ఉద్యమాలలో అనంత పురం జిల్లాలో చురుకుగా పాల్గొన్నారు.తన తుది శ్వాస వదిలేంత వరకు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై నిబద్ధతో పనిచేసిన కామ్రేడ్ పెద్దన్న మృతి సిపిఐ ఎంఎల్ పార్టీకి,వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు. ఆయన మృతికి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు తెలియ జేశారు.

మిర్చి రైతులను ఆదుకోండి - సీపీఐ

విశాలాంధ్ర -కౌతాళం: వర్షాలు లేక కాలువలకు నీరు లేక పంట దిగుబడి అంతంత మాత్రాన ఇలాంటి దుర్భర పరిస్థితుల లో మిర్చి రైతుల బాధలు ఈప్రభుత్వా నికి పట్టదా అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మండిపడ్డారు. ఆదివారం మండలంలోని మిర్చి రైతుల పొలాలలో ఆయన పర్యటించి రైతు వీరేష్ తో మాట్లాడుతూ మిర్చి రైతులు బాధను అడిగి తెలుసుకున్నారు. రైతు వీరేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎకరానికి రూ.30 నుంచి 40 వేలు ఖర్చు వస్తుందని దిగుబడి మాత్రం అంతంత మాత్రమే ఉందని వచ్చిన దిగుబడికి మార్కెట్లో ధర లేదని రైతుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుందని వాపోయారు. ధర లేన ప్పుడు అప్పులను కూడా తీర్చలేని పరిస్థితి రైతులకు ఆత్మహత్యలే చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి క్వింటాలుకు 40 నుంచి 50 వేల వరకు ధరలు కల్పిస్తే రైతులకు వెసులుబాటు ఉంటుందన్నారు. వెంటనే వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పనులు లేక కూలీలు వలసబాట

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండలం లో వ్యవసాయ పనులు ముగియడంతో చేసేందుకు పనులు లేక మండలంలోని వివిధ గ్రామాల నుంచి వ లసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈసీజన్లో అరకొర వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పూర్తి గా నష్టపోయాయి.మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కూలీలు చేసేందుకు పనులు లేక వలసబాట పడుతున్నారు.మండలోని గంజిహళ్లి,బైలుప్పుల, అగ్రహారం, గ్రామాలతో పాటు గోనెగండ్ల లోని మెట్టివీధికి, చెందిన ప్రజలు ఉపాధి కోసం గుంటూరు, విజయవాడ, ప్రకాశం,కడప, హైదరాబాద్, బెంగుళూరు, ముంబాయి, వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళిపోతున్నారు.శుక్రవారం గంజిహళ్లి గ్రామానికి చెందిన 20కుటుంబాల వ్యవసాయ కూలీలు, గోనెగండ్ల లోని మెట్టివీధికి చెందిన మరో 20కుటుంబాలు రెండు బొలెరో వాహనాల్లో మిరప కాయల కోతకు బయల్దేరారు.వర్షభావ వల్ల పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ పనులు ముగియడంతో తాము మిరపకాయల సుగ్గికి వెళ్లున్నామని వారు తెలిపారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -బనగానపల్లె : బనగానపల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి. బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, శ్రామికులకు కార్మికులకు, అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

భోగిమంటల్లో డీఎస్సీ నోటిఫికేషన్ తప్పుడు ప్రకటనల ప్రతులు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వ తప్పుడు ప్రకటనలను నిరసిస్తూ ఏఐవైఎఫ్ నాయకులు వినూత్న నిరసన తెలిపారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆదివారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ తప్పుడు ప్రకటనలు, తప్పుడు వాగ్దాన పత్రాలను భోగిమంటల్లో కాల్చి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఒక డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలు అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని చెప్పారు.2019 ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టి ఐదవ సంవత్సరంలో ఐదవ జనవరి గడిచిపోతున్న ఇప్పటివరకు జాబ్ క్యాలెండర విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు నిరసనలు తెలియజేస్తే విద్యాశాఖ మంత్రి రెండు రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని కల్లి బొల్లి మాటలు చెబుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తాను ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో నిరుద్యోగులంతా ఏకమై ఓటు అనే ఆయుధంతో వైసిపి ప్రభుత్వాన్ని భోగి మంటల్లో కాల్చి అధికారం లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు చంటి, శ్రీకాంత్,చంద్ర ,ప్రభాకర్ ,సురేంద్ర యాదవ్, వీరయ్య, మహేష్, శివ పాల్గొన్నారు.

పీఆర్ ఏఈ శంకర్ దిష్టిబొమ్మ భోగిమంటలలో దగ్ధం

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : గ్రామాలలో అభివృద్ధికి బాటలు వేయకుండా, తన జేవు నింపుకోవడానికి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న పంచాయతీ రాజ్ ఏఈ శంకర్ దిష్టిబొమ్మను సీపీఐ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన భోగిమంటల్లో దగ్ధం చేయడం జరిగిందని లిభారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు బజారి, తిమ్మా గురుడు, జబ్బర్, తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూర్ మండల పరిధిలో పలు గ్రామాలలో కనీసం సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయకుండా సచివాలయాలకు, మరియు నాడు నేడు ద్వారా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పాఠశాలలకు నాసి రకమైన మెటీరియల్ ఉపయోగించి అధిక పర్సంటేజ్తో తన జేవు నింపుకుంటున్నాడని వారు తీవ్రంగా ఆరోపించారు. గ్రామాలలో ప్రభుత్వ పనులు కల్పించాలంటే ముందుగా ఏఈకి చేయి తడుపు లేనిదే కాంట్రాక్టులు పని కట్టబెట్టడం లేదని, ఇలాంటి అవినీతి అధికారులు ఉండడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని వారు తెలిపారు. ఈయన అవినీతి అక్రమాలపైన ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సీపీఐ నాయకులు వీరేష్, మల్లికార్జున గౌడ్, విజయేంద్ర, నరసింహులు, కాజా, ఇస్మాయిల్, రవి,కృష్ణ, లక్ష్మన్న, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పండగ వేళ విషాదం.. రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

విశాలాంధ్ర - దేవనకొండ : సంక్రాంతి పండుగవేళ ఓవ్యక్తి కుటుంబంలో విషాదం నింపింది హైదరాబాద్ నుండి స్వగ్రామం మండలంలోని బంటుపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపైన వస్తుండగా కర్నూలు-బళ్లారిరహదారిపై వీరంపల్లి స్టేజీ వద్ద కారు ఢీకొన్నడంతో ప్రమాదంలో చిరంజీవి గౌడ్ (23) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ప్రకారం హైదరాబాద్ లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు ఉండేవారు. పండుగ సందర్భంగా మిత్రుడు బాలకృష్ణ తోపాటు బైక్ పైన ఇద్దరు స్వగ్రామనికి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకోవడం జరిగింది. బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్న ఒక్క కుమారుడు ప్రమాదంలో మృతి చెందడంతో ఓబులేషు ,కిష్టమ్మలతో పాటు గ్రామస్తులు, మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

టీడీపీ కార్పోరేటర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: కర్నూ లు నగరపాలక సంస్థ 8వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ గంపల కురువ పరమేష్ ఆధ్వర్యంలో సంకాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కార్పొరేటర్ పరమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. విజేతలకు బహుమతులువరుసగా రూ.3వేలు,రూ 2 వేలు, రూ.వెయ్యి నగదుతో పాటుగా పోటీలో పాల్గొన్న 85 మందికి పార్టిసిపేషన్ బహుమతులు కార్పొరేటర్ అందజేశారు. శేషఫణి, రమేష్‌బాబు, కస్తూరి వెంకటేశ్వర్లు,మంజు, లక్ష్మీనారాయణ, అభిలాష్, హరి, సాయి, మల్లి, కృష్ణ, సాయిబాబా,వార్డ్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పీఆర్సీ అమలు చేసే చిత్తశుద్ధి లేదు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల పెన్షనర్లకు సంబంధించిన 12వ పిఆర్సి ప్రకటనకే ప్రభుత్వం పరిమితమైందని, కార్యాలయం,సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించలేదని, ఈ ప్రభుత్వానికి పీఆర్సీ అమలు చేసే చిత్తశుద్ధి లేదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి పెరుగుతున్న నిత్యవసర ధరల అనుగుణంగా ఉద్యోగస్తులకు పేరివిజన్ కమిషన్ వేయడం జరుగుతుందని, అది అమలు విషయంలో ఆలస్యమైనచో మధ్యంతర భృతిని ప్రకటించే సాంప్రదాయం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారికి చెల్లించాల్సిన బకాయిలను పూర్తిస్థాయిలో ఇంతవరకు చెల్లించలేదన్నారు.30% మధ్యంతర బృతిని వెంటనే ప్రకటించాలని, ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో-117 ను వెంటనే రద్దు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లిం చుకోవాల్సి ఉందన్నారు.

మద్యం బాబులకు అడ్డాగా బస్ స్టాప్‌లు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు

బస్టాండ్‌లో ఖాళీ మద్యం సీసాలు

శిథిలమైన మరుగుదొడ్లు

విశాలాంధ్ర -కల్లూరు: ప్రయాణికుల సౌకర్యార్థం లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్టీసీ బస్ స్టాప్ మద్యం బాబులకు అడ్డగా మారిన పట్టించుకునే నాథుడే కరువాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని ఉలిందకొండ, చెట్ల మల్లాపురం, ఏ గోకులపాడు గ్రామాలకు చెందిన బస్టాపులలో మద్యం బాబులు నిత్యం చేరి మద్యం సేవిస్తుండడంతో ప్రయాణికులు బస్టాప్ లోకి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. తాగిన మైకంలో కొంత మంది మద్యం సీసాల సైతం పగలగొట్టి బస్టాండ్ ఆవరణాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని కాలు పెడితే సీసా ముక్కలు గుచ్చుకునే స్థాయిలో బస్టాండ్లు దాపురించాయని ప్రయాణికులు వాపోతున్నారు. చెట్ల మల్లాపురం గ్రామ బస్టాప్ లో సాయంత్రం వేళలో కొంతమంది ఆకతాయిలు బస్టాప్ దగ్గరకు చేరుకొని మద్యం సేవించి సీసాలు వాటర్ ప్యాకెట్లు వదిలి వెళ్ళడంతో ప్రయాణికులు పక్కన ఉన్న చెట్ల కింద కూర్చొని వాహనాల కోసం ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయి. ఉలిందకొండ గ్రామంలో మద్యం దుకాణం బస్ స్టాప్ సమీపంలో ఉండడంతో మద్యం బాబులు నిత్యం బస్ స్టాప్ లోకి చేరి మద్యం సేవిస్తూ బస్టాండ్ ఆవరణాన్ని పూర్తిగా మద్యం బాబులకు అడ్డగా మార్చుకొని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికులు వాహనాలు బస్టాండ్ లోకి వెళ్లకపోవడంతో బస్టాండ్ శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బాత్రూములు పూర్తిగా పాడైపోయి శిథిలావస్థకు చేరాయి. బస్టాండ్ పరిసరాల్లో ఎటుచూసిన కాలి మద్యం సీసాలు వాటర్ ప్యాకెట్లు నిరోధ్ ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. పక్క వీధిలోని డ్రైనేజీ నీళ్ల సైతం బస్టాండ్ ఆవరణంలోకి వెళ్లి దుర్వాసనలు వెదజల్లుతున్నాయి . దీంతో బస్టాండ్ పూర్తిగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా ఏర్పడి ప్రయాణికులకు నిరుపయోగంగా మారిన పరిస్థితులు ఉలిందకొండలో నెలకొన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం బాబులు బస్ స్టాప్ లో మద్యం సేవించకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఉపయోగపడేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రజలకు పరిశుద్ధమైన నీటిని అందిస్తాం

విశాలాంధ్ర-హొళగుంద : హొలగుంద ప్రజలకు పరిశుద్ధమైన నీటిని అందిస్తామని గ్రామకార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఫిల్టర్ బెడ్ ను పరిశుభ్రం చేసి చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను ఎత్తివేసి బ్లీచింగ్ పౌడర్ చెల్లి క్లోరినేషన్ చేశారు. ఎంపీడీవో సుహాసినిమ్మ ఆదేశాలు మేరకు ఫిల్టర్ బెడ్లు పరిశుభ్రం చేసి ప్రజలకు తాగునీరు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. గ్రామ ప్రజలకు రోజు విడిచి రోజు క్లోరినేషన్ నీటిని సరఫరా చేస్తున్నామని ప్రజలు నీటిని వృధా చేయొద్దని విజ్ఞప్తి చేశారు.తాగునీటిని ఎంత పొదుపుగా ఉపయోగించుకుంటే భవిష్యత్తులో అంతా ఉపయోగపడుతుందని అన్నారు కార్యక్రమంలో ఈఓఆర్డి చంద్ర మౌళీశ్వర గౌడ్, వైసీపీ నాయకుడు పంపాపతి గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

హొళగుంద ప్రజలారా ఎన్నికల్లో మోసపోవద్దు

విశాలాంధ్ర-హొళగుంద : రానున్న సాధారణ అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలని జిల్లా బోయ వాల్మీకి హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా చేశామని మండలాన్ని అభివృద్ధిలో నడిపించలేదని ఆరోపించారు.జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలాన్ని అభివృద్ధి దేశాల్లో తీసుకువెళ్లాలంటే మండల వాసిని ఎమ్మెల్యేగా చేస్తే తప్ప మా సమస్యలు తీరవని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులకు ఓట్లు వేసే యంత్రాలుగా ప్రజలు మారారని అయితే ఎమ్మెల్యేలు అయిన తర్వాత ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజలు మోసపోకుండా ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 15, జనవరి 2024

బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర– ఆత్మకూరు టౌన్: ఆత్మకూరు నుండి ఈనెల 18 నుండి బీసీ రథయాత్ర ప్రారంభం అవుతుందని జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి బాలస్వామి యాదవ్, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన నేతలు మారలేదు మన తల రాతలు మార లేదు అసమానతలు ఉన్న నేటి సమాజంలో మన రాతలు మారాలన్నా నేతలు మారాలన్నారు. మన ఆలోచన విధానం మారాలి, సమ సమాజ స్థాపన కోసం సామాజిక న్యాయం కోసం దామాషా ప్రాతినిథ్యం కోసం మనం ఉద్యమించక తప్పదన్నారు. ఆ ఉద్యమంలో భాగమే మరో స్వతంత్ర పోరాటం. అందుకే పిలుపునిస్తున్నాం రండి కదలి రండి కలసి రండి. మనమంతా ఉత్పత్తి కులాలుగా ఉండి నేడు ఉత్పత్తి కులాలుగా మారిన కూటికోసం కుల వృత్తులన్నీ కోటీశ్వరులు పాలైనాయి పోరాడితేనే వస్తుంది రాజ్యాధికారం కోసం రాజకీయ అధికారమే అన్నిటికీ మూలాధారం దాని కొరకు మనమంతా ఉద్యమించాల న్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరన్న, బి.సి.నాయకులు నాగ రాజు, డీలర్ రమణ, పెద్దన్న, డా, వెంకటేశ్వర్లు, రాము గౌడ్, భాస్కర్, టీచర్లు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర –జూపాడుబంగ్లా: మండలంలోని తరిగొప్పుల గ్రామంలో శ్రీ అనంత నాగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఆదివారం అంతరాష్ట్రస్థాయి బండలాగుడు న్యూ కేటగిరి విభాగం పోటీలను కర్నూలు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం రైతులు జరుపుకునే గొప్ప పండుగ అని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగకు ఎక్కడెక్కడ ఉన్న వారంతా స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ బంధువులతో కలిసి జరుపుకోవడం ఆనందదాయకమని వారు అన్నారు. ఈ బండలాగుడు పోటీలలో మొత్తం 17 జతల ఎద్దులు పోటీ పడగా, మొదటి బహుమతి తెలంగాణ రాష్ట్రంకు చెందిన కురువ కర్రెప్ప వృషభలు 50 వేల రూపాయలు చూసుకున్నాయి, రెండవ బహుమతి కర్నూలుకు చెందిన రమేష్ నాయుడు వృషభలు 40 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి, మూడవ బహుమతి కమాండ్ జత పెద్ద శెట్టి పల్లె కు చెందిన చిన్న నాగన్న వృషభలు రూ.30 వేలు కైవసం చేసుకున్నాయి, నాలుగో బహుమతి రంగ సాయి పల్లెకు చెందిన మార్తాల వెంకట సుబ్బారెడ్డి వృషభవాలు 20 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి, ఐదో బహుమతి పెండేకల్లుకు చెందిన నాగభూషణం వృషభలు 10 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి, ఆరవ బహుమతి పగిడాలకు చెందిన కొర్రల గిరిజ వృషభలు 5000 వేల రూపాయలు చేసు కున్నాయి. విజయం సాధించిన వృషబాల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట విజయ భాస్కర్ రెడ్డి మాజీ టూరిజం డైరెక్టర్, చిన్న కృష్ణారెడ్డి ఆలయ ధర్మకర్త, గ్రామ సర్పంచు లచ్చమ్మ,

చంద్రశేఖర్ రెడ్డి, నాగటూరు ప్రశాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎం వి కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, ధర్మారెడ్డి, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

క్యూలైన్ క్యూ కాంప్లెక్స్ పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర– శ్రీశైలం: శ్రీశైలం మహా క్షేత్రంలో మహా శివరాత్రి దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో మరియు క్యూ కాంప్లెక్స్ లో ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఉండేలాగా అన్ని చర్యలు తీసుకోవడం తో పాటు భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించే లాగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి అధికారులకు ఆదేశించారు క్యూ లైన్ లో భక్తులకు తాగు నీరు కూర్చునేందుకు ప్రత్యేక సదుపాయాలు క్యూలైన్లో భక్తులకు అత్యవసర సేవలు ఏర్పడితే భక్తులను బయటికి తీసుకొచ్చేందుకు అత్యవసర గేట్లు కుళాయిలు వాష్ బేసిన్లు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని అధికారులు

ఆదేశించాడు ఈ ఓ 39 పెద్దిరాజుతోపాటు ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు

కబడ్డీ విజేత జోహరాపురం

విశాలాంధ్ర –ఆస్పరి : క్రీడలు మానసిక, శారీ రక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఏఎస్ఐ ప్రనేశ్వర్,హెడ్‌కానిస్టేబుల్ రామాంజనిలు పేర్కొ న్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సంద ర్భంగా నారాయణ ప్రైమ్‌స్కూల్‌లో రెండు రోజు ల పాటు కబడ్డీ పోటీలను కరస్పాండెంట్ నరేష్ ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా ఏఎస్ఐ ప్రనేశ్వ ర్, హెడ్ కానిస్టేబుల్ రామాంజినేయులు పాలొ ని మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులు గెలు పు ఓటమిలను సమానంగా తీసుకోవాలని అ న్నారు. విద్యతోపాటు అన్ని రంగాలలో నారాయ ణ ప్రైమ్ స్కూల్ ముందుంటుందని అన్నారు. నారాయణ ప్రైమ్ స్కూల్ యాజమాన్యం ఎన్నో ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇతర పాఠ శాలలకు ఆదర్శంగా ఉంటుందని అభినందిం చారు. అనంతరం కబడ్డీ పోటీలలో గెలుపొం దిన జోహరాపురం జట్టుకు మొదటి బహుమతి రూ.5,116, ఆస్పరి జట్టుకు రెండవ బహుమతి రూ. 3,116 లను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ సతీష్ కుమార్, పిఈటీ సంజన్న, నారాయణ, ఉపాధ్యాయులు ఈశ్వర్, బాలు, అంజి, అరివింద్, రవి విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించండి

విశాలాంధ్ర–హెరాలగుంద : స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి కర్ణాటక రాష్ట్రంలోని టెక్కలి కోటకు వెళ్లే ప్రస్థానం కొందరు ఆక్రమించు కున్నారని అక్రమ కట్టడాలు కట్టడంతో ప్రజ లకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వెంటనే అక్రమ కట్టడాలను తొలగించాలనీ మండల రైతు సంఘం నాయకుడు వెంకటేష్ డిమాండ్ చేశారు ఎన్నో ఏళ్ల నుండి తెక్కలకోట రస్తాపై ప్రజలు రాకపోకలు చేస్తున్నారని అలాగే రైతులు పంట పొలాలకు రస్తాపై వెళు న్నారని అన్నారు రోడ్డు ఇరువైపుల అక్రమ కట్టడాలు బంకులు హోటల్లు దుకాణాలు పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిందని ఆరోపించారు అక్రమ కట్టడాలు తొలగించాలంటూ సబ్ కలెక్టర్కు ఫిర్యాదించిన రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు రాస్తాను కొందరు ఆక్రమించుకోవడం వల్ల కాలనీ ప్రజలు జరగాలన్న కష్టంగా ఉన్నదని అన్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన కాలనీవాసులు బదిని హాల్ హుస్సేన్ పీరా బాబయ్య సిద్ధిక్సావ్ వనికే సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర –బనగానపల్లె: మండలం పరిధిలోని మిట్టపల్లిలో అయోధ్య రామ జన్మభూమి వారు పంపించిన అక్షింతలు గత పది రోజుల నుంచి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉంచి పూజలు, భజనలు చేసిన అనంతరం ఆదివారం సాయంత్రం మిట్టపల్లి గ్రామం నందు ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, శివ నాగిరెడ్డి మాట్లాడుతూ 22 తేదీన అయోధ్యలో తమ ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడు కొలువుతిరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శివ నాగిరెడ్డి, గుండం హరికృష్ణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి చిన్న రామకృష్ణారెడ్డి ,మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

విశాలాంధ్ర–ఆదోని రూరల్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రతో ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొంది రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.ఎండి.నూర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రాహుల్ గాంధీ మణిపూర్ నుండి ముంబై దాకా భారత్ జోడో న్యాయ యాత్రను చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయ యాత్రకు సంఘీభావం తెలుపుతూ న్యాయ యాత్రను చేపట్టారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.ఎండి.నూరు మాట్లాడుతూ న్యాయ యాత్ర ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ యువతల కోసం,అప్పుల పాలైన రైతుల కోసం, నిత్యవసర సరుకులకు పెరిగిన అధిక ధరలను నిరసిస్తూ విద్యా,వైద్యం,ఉపాధి రంగాలను దృష్టిలో పెట్టుకుని న్యాయ యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. భారత్ జోడో న్యాయ యాత్ర 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు,6700 కిలోమీటర్లు 66 రోజులపాటు మార్చి 20న ముంబై నగరంలో ముగుస్తుందని తెలియజేశారు. యాత్రను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాయన్న, మైనార్టీ సంఘం జిల్లా కార్యదర్శి మహమ్మద్ బేగ్, రఫిక్ అహ్మద్, అయ్యప్ప, హనుమంతు, నరసప్ప,కలందర్,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలంటూ ప్రార్థించా

విశాలాంధ్ర– హెరాలగుంద : మండలంలోని నేరానికి దేవర గట్టు మాల మల్లేశ్వర స్వామిని నూతనంగా ఎంపికైన ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు ఆలయ పూజారులు గిరి మల్లయ్య స్వామి మనోహర్ స్వాములు స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ వీరపాక్షికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం ఏర్పాడాలని రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణస్వీకారం చేయాలని ప్రార్థిం చానని అన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు ఆలూరు నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురవాలని ప్రజలు ఎల్లవేళల ఆరోగ్యంగా ఉండాలంటూ దేవదేవునికి పూజించానని అన్నారు భక్తులతో దేవరగట్టు ఆలయం కిటకిటలాడింది కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరనాగప్ప, సోమన్న, ఎల్లార్తి దర్గన్న, రఫీక్, వైసీపీ నాయ కులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాగంటిపల్లెలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర– బనగానపల్లె : బనగానపల్లె మండల పరిధిలోని యాగంటి పల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండుగ పురస్క రించుకొని గ్రామ ప్రజల, గ్రామ పెద్దలు మరియు యువకుల ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రకరకాల ముగ్గులను వేశారు. గెలుపొందిన మహిళలకు మొదటి రెండవ మూడవ బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రవాణాకు అడ్డుపడితే.... అంతే సంగతులు

ఇసుక ట్రాక్టర్లు పట్టుకునేందుకు..అవస్థలు పడుతున్న అధికారులు

వారం రోజులుగా వాహనాల కోసం పోలీస్ నిఘా

విశాలాంధ్ర – కల్లూరు: హంద్రీ నదిలోని ఇసుకను తరలిస్తున్న అక్రమ రవాణా దారులకు అడ్డుపడితే అంతే సంగతులు అని పోలీసుల సైతం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించే పరిస్థితులు గ్రామాల్లో చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు మండల పరిధిలోని నాయకుల్లు , బస్తిపాడు పుసులూరు, రేమదూరు, బొల్లవరం, దూపాడు లక్ష్మీపురం ,దొడ్డి పాడు తదితర గ్రామాల పరిధిలో హంద్రీ నదిలోని ఇసుకను ఆయా గ్రామాలలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని ఇసుకను తరలిస్తూ వ్యాపారం చేస్తున్న అక్రమ వ్యాపారులు వారి వ్యాపారాలకు అడ్డుపడితే ఎంతటి వారినైనా బెదిరింపులకు గురి చేస్తూ వాహనాలతో గుద్ది చంపుతామని అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గ్రామాల్లో గుసగుసలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం నాయకలు గ్రామంలో ఒక వ్యక్తి అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టు పడడంతో సంబంధిత అధికారులు పలుమార్లు రవాణా నిలిపివేయాలని ఆదేశించడంతో ఆదేశించిన అధికారులు ఎవరైనా అడ్డుపడితే రాత్రి వేళల్లో వాహనాలతో చంపి పడేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుసులూరు, రేమదూరు గ్రామంలో ఇసుకను కొంతమంది ఇతర ప్రాంతాలకు రాత్రివేళల్లో తరలిస్తూ లక్షల సంపాదిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. బస్తిపాడు గ్రామంలో గత కొన్ని నెలల క్రితం నుండి కొంతమంది ట్రాక్టర్లతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అధికారులకు పట్టుబడి జరిమానాలు చెల్లించి పదేపదే వ్యాపారం చేయడంతో సంబంధిత పోలీసు రెవెన్యూ మైనింగ్ అధికారులు వారి అక్రమ రవాణాన్ని అడ్డుకునేందుకు రాత్రి వేళల్లో ప్రత్యేక సిబ్బందితో వెళ్లి వాహనాలు పట్టుకునేందుకు ప్రయత్నించగా ఇసుక ట్రాక్టర్ ను ఆపకుండా అడ్డుపడితే వాహనాలతో గుద్ది చంపుతామని బెదిరించినట్లు అధికారుల ద్వారా తెలుస్తుంది. రాత్రి వేళలో ఎలాంటి సెక్యూరిటీ లేకపోవడం చేత పోలీసు అధికారులు అక్రమ ఇసుక రవాణా దార్ల బెదిరింపులకు వెనుకడుగు వేసి వాహనాలు వదిలేసేన పరిస్థితి నెలకొన్నాయని తెల్లవారుజామున పెళ్లి ప్రత్యేక పోలీస్ టీం వాహనాలు అక్రమ రవాణా దారులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ గస్తీ నిర్వహించారు. అయితే గత వారం రోజుల నుండి ట్రాక్టర్లు రవాణాకు పాల్పడిన వ్యక్తులు గ్రామానికి తిరిగి రాకపోవడంతో వారి ఆచూకీ కోసం ఉలిందకొండ పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి వారిని పట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులకే చుక్కలు చూపిస్తుంటే సాధారణ ప్రజలను పూర్తిగా లెక్కచేయడం ఏదైనా విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా దారులకు ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండడంతో వారి అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గ్రామాల్లో ప్రజల ద్వారా తెలుస్తుంది. రాత్రి వేళలో జరిగే అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలంటే సాధ్యం కావడం లేదంటూ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే ప్రాణహాని జరిగే పరిస్థితులు నెలకొన్నాయని అధికారుల కళ్ళముందే ఇసుక ట్రాక్టర్లు వెళుతుంటే చూస్తూ చూడనట్లు ఉండిపోయే పరిస్థితిలో కల్లూరు మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హంద్రీ నదిలో ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక చర్యలు తీసుకొని తరలింపునకు పాల్పడుతున్న వాహనాలను సీజ్ చేసి ఇసుకను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వేడుకుంటున్నారు.

ఉలిందకొండ ఎస్సై నల్లప్పను వివరణ

బస్తిపాడు గ్రామానికి చెందిన నాలుగు ఇసుక ట్రాక్టర్లు గత వారం రోజుల క్రితం రాత్రి పట్టుకునేందుకు ప్రయత్నించగా తప్పించుకొని వెళ్లారని,పట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు పోలీస్ సిబ్బంది చేసినట్లు తెలిపారు. నాయకలు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్కు తరలించామన్నారు.

జంగమ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర– ఆదోని రూరల్ : అధిక సంఖ్యలో ఉన్న జంగమ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ శ్రీ పేట వీరభద్ర స్వామి దేవాలయంలో జంగమ కులస్తులతో జంగమ సమాజ సేవా సంఘాల సంయుక్తంగా డివిజన్ స్థాయి సమావేశాన్ని ఆదివారం జంగమ సమాజ సేవా సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అల్లూరి మతం మహర్షి విజయ్ కుమార్ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జంగమ సమాజ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వసుంధర ఏజెన్సీ ఎర్రి స్వామి,పరమేశ్వర స్వామి,మంజునాథ స్వామి లతోపాటు డివిజన్ అధ్యక్షుడు ఏడి.పురుషోత్తం పాల్గొని సమావేశానికి హాజరైన జంగమ కులస్తులను ఉద్దేశించి వారు మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న జంగమ కులస్తులకు ఎమ్మెల్యే,ఎంపీ స్థానాలలో ప్రాధాన్యత కల్పిస్తూ ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వసంత పంచమి రోజు ఫిబ్రవరి 14న ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించాలని, మార్చి మాసంలో రేణుక జయంతి కార్యక్రమం నిర్వహించేందుకు జంగమ కులస్తులతో సుదీర్ఘంగా చర్చించే నిర్ణయం తీసుకున్నారు.జంగమ సమాజ సేవా 4 సంఘులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేశారు. జనాభా లెక్కల ను రాజకీయ పార్టీలు పరిగణలోకి తీసుకున్నప్పుడు జంగమ కులస్తులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ఈ సమావేశంలో మహిళా జంగమ సమాజ సేవా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరత్నమ్మ, కళ్యాణి,యువజన సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వీరభద్రయ్య స్వామి,వీరేష్ స్వామి,బసవరాజ్ స్వామి, రాజశేఖర్ స్వామి,బద్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కర్ణాటక మద్యంపై మెరుపు దాడి

విశాలాంధ్ర– ఆదోని రూరల్ : కర్ణాటక అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, డీఎస్పీ శివనారాయణ స్వామి ఉత్తర్వుల అనుసారం తాలూకా సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో పెద్ద తుంబలం ఎస్సై చిన్న పీరయ్య ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రాబడిన సమాచారం మేరకు కడి తోట గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ మోటార్ సైకిల్ పై తరలిస్తుండగా దాడులు నిర్వహించి దాదాపు 10 బాక్సులను స్వాధీనం చేసుకుని ఆదివారం మీడియా ముందు చూపారు.నిందితులు కర్ణాటక మధ్యాన్ని,ద్విచక్ర వాహనాన్ని వదిలేసి పారిపోయి నట్లు ఎస్సై చిన్న పీరయ్య తెలిపారు.పోలీసుల విచారణ చేపట్టగా ఆదోని టౌన్ కి చెందిన సిసింద్రీ,విజయ్ అనే వ్యక్తులకు చెందినవని గుర్తించినట్లు తెలియ జేశారు. అక్రమ రవాణాపై ఎప్పటికప్పుడు గట్టి నిఘ ఉంచడం జరుగుతుందని, అక్రమంగా తరలింపులో పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని,కఠిన చర్యలు తప్పవని ఎస్సై చిన్న పీరయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సైకో పోవాలి సైకిల్ రావాలి

విశాలాంధ్ర –ఆత్మకూర్ టౌన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అరాచక పాలన పోవాలని టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, మండల అధ్యక్షులు శివ ప్రసా ద్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గౌడు సెంటర్లో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలో వైసిపి ప్రభుత్వం అరాచక జీవోలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మె ల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు భోగిమంటల్లో జీవులు దగ్ధం చేయడం జరిగిందన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ వచ్చే సంక్రాంతి కల్లా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అత్యధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షుడు జెట్టీ వేణుగోపాల్, రామ్మూర్తి, సతీష్, కరిముల్లా, మురళి, కొయ్య హోటల్ భాష,సుబ్బరాజు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–బనగానపల్లె: బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి జన్మదిన వేడుకలు తెలు గుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభల జిల్లా అధ్యక్షులు శీనయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా శీనయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి బీసీ రాజారెడ్డి అని, తనకు చిన్ననాటి నుండి మంచి స్నేహితుడని ఇలాంటి జన్మదిన వేడుకలు మరె న్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వాణిజ్య విభాగాల నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు ఆర్ సీ నాగిరెడ్డి, బాలిరెడ్డి, మల్లారెడ్డి, కైప పకీరరెడ్డి, దస్తగిరి, నాగేంద్రారెడ్డి, ఖాదర్ భాష, బత్తలూరుపాడు రామచంద్రారెడ్డి, వాణిజ్య విభాగాల నాయకులు బచ్చు భాస్కర్, ప్రసాదు, కామేష్, ఆకుల షేక్షావలి, కోడి నాగశేషులు, హరి, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పట్టణంలోని విశ్వరూప నగర్ లోని కాళికా మాత దేవాలయములో దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రచారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అను రాధ, ఉపాధ్యక్షురాలు దురుగడ్డ సావిత్రి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భోగి పండగ సందర్భంగా ప్రత్యేకంగా భోగిమంటలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సి గంగన్న, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ , ప్రవేట్ పాఠశాలల కమిటీ అధ్యక్షుడు అమిర్ భాష, భారతిఉన్నత విద్యామందిర్ పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు నిర్మల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గు ల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతి మహేశ్వరికి రెండున్నర తులం వెండి కుంకుమ భరణి, ద్వితీయ బహు మతి సుప్రజకు రెండు తులాలు వెండి కుంకుమ భరణి, మూడవ బహుమతి మేధకు ఒక తులం 80 గ్రాములు వెండి కుంకుమ భరణి అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పట్టణ సిఐ రమేష్ బాబు హాజరయ్యారు. ఆయన కాళికామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళికామాత దేవాలయ కమిటీ వారు సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. రాబోయే కాలంలో ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి మరియు ముగ్గుల విశిష్టత గురించి తెలియజేశారు. విశిష్ట అతిథుల కు ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు.

స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికండి

విశాలాంధ్ర – నంద్యాల: స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి, ఎస్డిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్డీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్ తుంబె పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ మొదటి విడతలో 6 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ఆయన ప్రకటించారు. జిల్లాపార్టీ కార్యా లయం లో ఆదివారం ఎస్డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ అతావుల్లా ఖాన్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ ఇలియాస్ తుంబె ముఖ్యఅతిథిగా పాల్గొని రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల బరిలో మొదటి విడత అభ్యర్థులను ప్రకటించారు. నంద్యాల అసెంబ్లీకి ఫాజిల్ దేశాయ్, శ్రీశైలం అసెంబ్లీ యస్.కె. యూ నుస్, నందికొట్కూరుకు లింకన్ రాజు, కర్నూలు అసెంబ్లీ షైక్ జహం గీర్ అహమ్మద్, ఎమ్మిగనూరుకు హాజీ అబ్దుల్ ఖాదర్, నెల్లూరు జిల్లా నుండి రూరల్ అసెంబ్లీ అభ్యర్థిగా సయ్యద్ ఫాజిల్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్నికల ఇన్చార్జ్ అబ్దుల్లా బేగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా ఖాన్‌తో పాటు జిల్లా, అసెంబ్లీ నాయకులు పాల్గొనారు.